క్లుప్తంగా

న్యాయం చేయండి

నర్మెట: అక్రమంగా భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదుచేసి తమకు న్యాయం చేయాలని మండలంలోని బొమ్మకూర్ రైతులు శుక్రవారం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు మాలోత్ కిషన్ మాట్లాడుతూ అడవికేశవాపూర్, బొమ్మకూర్ గ్రామాలకు నక్షదారి ఉందని, కొందరు ఆక్రమించి గిరిజనుల భూముల్లో రోడ్డు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. క్షేత్రపరిశీలన చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కనకయ్య, మాలోత్ రాజు, సీహెచ్ రాజు, జనార్దన్ పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా వద్ద సినిమా షూటింగ్



రఘునాథపల్లి: మండలంలోని కోమల్ల టోల్ ప్లాజా వద్ద 'ఓ భామ అయ్యో రామ' సినిమాలో భాగంగా శుక్రవారం పలు సన్నివేశాలను చిత్రీకరించారు. రామ్ గోదాల దర్శకత్వంలో హీరో సుహాస్, హీరోయిన్ మాళవికలు కారులో వస్తున్న సన్నివేశాలను చిత్రీకరించారు. సినిమా షూటింగ్‌తో టోల్ ప్లాజా వద్ద సందడి నెలకొంది. సినిమా ప్రొడక్షన్ మెనేజర్ డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ ఓ భామ అయ్యో రామ సినిమా చక్కటి ప్రేమ కథ చిత్రమని పేర్కొన్నారు. జిల్లాలోని కోమల్ల టోల్ ప్లాజాతో పాటు పెంబర్తి కాకతీయ కళాతోరణం, రాంపూర్‌లోని లోకేషన్‌లలో పలు సన్నివేశాలు చిత్రీకరించామన్నారు. సినిమాకు హరీశ్ నల్ల, ఆనంద్ గాదెగోని నిర్మాతలని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధిక భాగం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందని ఆయన ఆకాంక్షించారు.

'పార్టీని మరింత బలోపేతం చేయాలి'

నర్మెట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మి అన్నారు. మచ్చుపహాడ్‌కు చెందిన షరీదుల లింగరాజు పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆమెను కలిశారు. ఈ సందర్భంగా లింగ రాజును శాలువాతో సత్కరించిన ఆమె మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న ఎన్నికల హామీలను గడపగడపకు తెలియజేయాలని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యలు అప్పగించిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి, పార్టీ శ్రేణులకు లింగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

చోరీసొత్తు రికవరీ

నర్మెట: గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో ఎవరూలేని సమయంలో చొరబడి బంగారం, వెండి, నగదు చోరీకి పాల్పడిన ఘటన గత నెల వెల్దండలో చోటుచేసుంది విదితమే.. కాగా దర్యాప్తులో భాగంగా అదేగ్రామానికి చెందిన అనుమానితుడు చేర్యాల రమేశ్‌ను శుక్రవారం గ్రామంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు చోరీసొత్తు 25 గ్రాముల రెండు బంగారు గొలుసులు, 15 తులాల వెండి, రూ. 2వేల నగదును స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నైనాల నగేష్ తెలిపారు. కాగా, సిబ్బంది గోపాల ప్రవీణ్, వల్లె ధనుంజయ్, భూక్య భాస్కర్‌లను సీఐ ముస్కు అబ్బయ్య అభినందించారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు అన్యాయం చేయొద్దు

- టీపీటీఎఫ్ డిమాండ్

దేవరుప్పుల: సర్వశిక్షా అభియాన్ కింద విద్యాభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేయొద్దని టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం లక్ష్మణ్‌జీ, జోగు వరప్రసాద్ కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా విద్యాశాఖకు సరైన పర్యవేక్షకులు లేకున్నా ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతి కోసం విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ భరోసా పెట్టుకున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల స్థానంలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్ విధానం తగదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాల్సిందిపోయి నూతన నిబంధనలు అమలు చేస్తూ ఆ కుటుంబాలను వీధిపాలు చేసే విధానం తగదన్నారు.

వివాహానికి సాయం



పాలకుర్తి టౌన్: మండల కేంద్రానికి చెందిన నిరుపేద విశ్వబ్రాహ్మణుడు, పుట్టుకతో అంధుడైన శంకరాచారి కుమార్తె వివాహానికి శుక్రవారం స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో రూ. 20 వేల సాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీపాద ఉప్పలాచారి, జిల్లా కార్యదర్శి పెందోట వెంకటచారి, పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు ముత్తోజు రాజు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం



బస్టాండ్ వద్ద ఎస్సీ హాస్టల్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న వ్యర్థాలు

- కంపుకొడుతున్న కాలనీలు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో పారిశుద్ధ్యం పడకేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించక పోవడం, డ్రెయినేజీలను శుభ్రం చేయకపోవడంతో కాలనీలు కంపుకొడుతున్నాయి. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో పలు కాలనీల్లో రోడ్ల పక్కన వ్యర్థాలు, చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. చెత్తకుప్పలపై పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తుండగా ప్రజలు దుర్వాసనతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఘన్‌పూర్ పేరుకే డివిజన్ కేంద్రంగా ఉందని, పంచాయతీ అధికారులకు 'చెత్త'శుద్ధి లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ సమీపంలోని పలు ఏరియాల్లో రోడ్డు పక్కనే వ్యర్థాలు, చెత్తకుప్పలు కనిపిస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

అనాథ ఆశ్రమానికి విరాళం



చెక్కు అందజేస్తున్న దేవిక

జఫర్‌గఢ్: మండలంలోని రేగడితండా గ్రామ శివారు టీబీతండా వద్ద ఉన్న మా ఇల్లు ప్రజాధరణ అనాథ ఆశ్రమానికి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ దేవిక రూ.50 వేల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. అనంతరం ఆశ్రమంలో కుష్టు వ్యాధి నివారణ ఇంటింటా సర్వేలో భాగంగా ఆశ్రమంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని నలుగురు పిల్లలను దత్తత తీసుకోవడంతో పాటు వారి ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు అందజేశారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకుడు గాదె ఇన్నయ్య–పుష్ప మాట్లాడుతూ ఆశ్రమ పిల్లల సంక్షేమం కోసం ప్రతి ఏటా దేవిక ఆర్థికసాయం అందించడం అభినందనీయమన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీఒక్కరు అనాథ పిల్లలకు అండగా నిలవాలన్నారు. ఆశ్రమ సిబ్బందితో పాటు పిల్లలు పాల్గొన్నారు.

గొల్ల, కురుమ సంఘం కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటలో గొల్ల, కురుమ సంఘం నూతన గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గ్రామంలోని కురుమ సంఘం భవనంలో సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పరిదె మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ ఐలయ్య, ఉపాధ్యక్షుడిగా వస్పరి నర్సింహులు, కోశాధికారిగా మంత్రి సిద్దులు, కార్యవర్గ సభ్యులుగా తుప్పతి బాలయ్య, రెంట శ్రీనివాస్, బండి నాగేష్, బడికె బాలసిద్దులు, పోతుల చెంద్రమౌళి, బాలరాజు, నరేష్, సలహాదారులుగా బుడిగ చండీ, పోతుల రాములు, లింగం, బాలరాజు, నర్సింహులు, సిద్దయ్య, నవీన్, కిష్టయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.



గొల్ల, కురుమ గ్రామ కమిటీ సభ్యులు

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

దేవరుప్పుల: సంక్షేమ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు విధిగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పల్లెదవాఖాన డాక్టర్ వెంకటలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వం సంక్షేమ హాస్టల్‌లో మండల వైద్యాధికారి పూజ పర్యవేక్షణలో విద్యార్థుల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతను విస్మరిస్తే రోగాల బారిన పడతామన్నారు. కార్యక్రమంలో వార్డెన్ ఎఎస్ఎం వసంత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి

- ఎన్పీడీసీఎల్ డీఈ రాంబాబు



నూతన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ అధికారులతో డీఈ రాంబాబు

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యుత్ లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నామని ఎన్పీడీసీఎల్ డీఈ వై.రాంబాబు అన్నారు. ఘన్‌పూర్‌లో పెద్దమ్మగుడి సమీపాన ఉన్న ఎస్ఎస్ 169/100 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసంధానంగా కొత్తగా ఏర్పాటు చేసిన 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్‌పరమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నామని, ప్రధానంగా లోఓల్టేజీ సమస్యపై దృష్టి పెట్టామన్నారు. పట్టణంలో విద్యుత్ పరమైన సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా సిబ్బంది, అధికారులు పనిచేస్తున్నారని, వినియోగదారులు ఉంటే సమాచారం ఇవ్వాలని కోరారు. ఇన్‌చార్జ్ ఏడీఈ లక్ష్మీనారాయణ, ఏఈ శంకర్, సబ్ ఇంజనీర్ హరిత, ఫోర్‌మన్ రాజేందర్, లైన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, లైన్‌మన్ వాసం శ్రీధర్, శ్రీను, కుమారస్వామి పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మాట్లాడుతూన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని, పార్టీ ఆదేశాలను విస్మరించి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వేటు తప్పదని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యర్తలతో వేర్వేరుగా సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌లు తిరుపతి రెడ్డి, లావుడ్యా మంజుల, గిరగాని కుమారస్వామి, దారవత్ సురేష్‌నాయక్, నల్ల శ్రీరాం, రాఘవరావు, పులి గణేష్, చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

- మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: మార్కెట్ పాలక మండలి, అధికారుల సహకారంతో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నట్లు చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యాశిరీష్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పాలక మండలి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ వద్ద రోడ్డు వైపు షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం, మార్కెట్‌యార్డులో ఉన్న గోదాముల మరమ్మతు పనులకు తీర్మానం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న కార్యాలయం ఇరుకుగా ఉన్నందున కార్యాలయం పైన సమావేశపు హాలు నిర్మాణం, మార్కెట్ యార్డులో సీసీ పనులు చేసేందుకు కమిటీ తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ పదవికి రాజీనామా చేసిన కాసాని బొందయ్య రాజీనామాపై డైరెక్టర్లతో చర్చించి రాజీనామా పత్రాన్ని ఆమోదించినట్లు తెలిపారు. మార్కెట్ పరిధిలోని గ్రామాల్లో లైసెన్స్‌లు లేకుండా వ్యాపారం చేసేవారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యదర్శి భాస్కర్, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా చేపట్టాలి



స్టేషన్‌ఘన్‌పూర్: సర్వేను పరిశీలిస్తున్న డీపీఓ స్వరూపారాణి



లింగాలఘణపురం: సర్వేను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ మాధురిషా

- డీపీఓ స్వరూపారాణి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా, బాధ్యతగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా అధికారులు చేపడుతున్న సర్వేలో భాగంగా మండలంలోని స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, ఇప్పగూడెం, సముద్రాల, కోమటిగూడెం గ్రామాల్లో సర్వేను డీపీఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తిరునగరి శ్రీకాంత్, సీహెచ్.లింగయ్య, సంతోష్, నరేష్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్లలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జెడ్పీ సీఈఓ మాధురిషా పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నిర్వహిస్తున్న సర్వేను ప్రత్యక్షంగా పర్యవేక్షించి సర్వేలో ఎదురౌతున్న సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ సీతారామనాయుడు, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసురెడ్డి ఉన్నారు.

కొనసాగుతున్న సర్వే

రఘునాథపల్లి: గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. శుక్రవారం మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంటింటా సర్వే చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముసిపట్ల భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంతపురి అనిల్, శేరి రాజిరెడ్డి, నల్లగొరి ఉష, మంతపురి నాగమణి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బందితో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

బియ్యం అందజేత

పాలకుర్తి: బమ్మెర గ్రామానికి చెందిన దేవసాని రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, శుక్రవారం తాళ్లపల్లి భవాని, చంద్రశేఖర్‌ల సహకారంతో అమ్మచారిటబుల్ ట్రస్టు సభ్యులు బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీశ్, వర్రె కుమారస్వామి, రాపోలు రాము, పాల్గొన్నారు.

ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్: తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన గడెం నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బెలిదె వెంకన్నగుప్తా శుక్రవారం పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు.

చర్య తీసుకోవాలి

పాలకుర్తి: మండలంలోని కిష్టపురం తండాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులకు చేసిన శంకుస్థాపన శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కోరారు. శుక్రవారం తండాలో ధ్వంసం చేసిన శిలా ఫలకాలను స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. శిలాఫలకాలను ధ్వంసం చేయడం సరికాదని అన్నారు. సహకార సొసైటీ అధ్యక్షుడు బొబ్బల అశోక్ రెడ్డి, కారుపోతుల వేణు, జరుపుల బాలునాయక్, మాచర్ల ఎల్లయ్య, కర్నాకర్ రెడ్డి, మహేందర్, వెంకటయ్య, యాకయ్య, సుందర్ నాయక్ పాల్గొన్నారు.

సీతారామాంజనేయ ఆలయంలో పూజలు

బచ్చన్నపేట: మండలంలోని నారాయణపురంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన పూజ అనంతరం యజ్ఞం, హోమాలను శుక్రవారం నిర్వహించారు. వైదిక నిర్వాహకులు పడిగెల కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో 30 మంది వేద బ్రాహ్మణుల సమక్షంలో పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

తెగిన విద్యుత్ వైరును సరిచేయండి



జనగామ రూరల్: గత ఏడాది గాలివానకు తెగిన విద్యుత్ వైరు సరిచేసి వరి నారును ఆదుకోవాలని రైతు కోరారు. మండలంలోని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన రైతు గుడ్డేటి భిక్షపతి వ్యవసాయ పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైరు గత ఏడాడి గాలివానకు తెగి కింద పడింది. అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందించకపోవడంతో పక్కనున్న రైతు మోటారు సాయంతో పొలానికి నీరు పారించుకుంటున్నాడు. అయితే తోటి రైతుకు కూడా నీరు అవసరం కావడంతో ఇద్దరికి సరిపోక నారు ఎండిపోతోందని వాపోయాడు. తక్షణమే అధికారులు స్పందించి విద్యుత్ వైరు సరిచేయాలని భిక్షపతి కోరారు.

అధికారులు, ప్రజా ప్రతినిధుల పిల్లలు సర్కార్ బడుల్లో చదవాలి

రఘునాథపల్లి: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే అధికారులు, ప్రజా ప్రతినిధుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శాగ కైలాసం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని చెప్పారన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగాలంటే అటెండర్ నుంచి కలెక్టర్ వరకు, వార్డు మెంబర్ నుంచి రాష్ట్రపతి వరకు వారి పిల్లలు సర్కార్ బడుల్లో చేర్పాలని.. ఇందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

చెట్టును ఢీకొని యువకుడి మృతి

దేవరుప్పుల : ద్విచక్రవాహనం చెట్టును ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన చింత ఉప్పలయ్య కుమారుడు శ్రీకాంత్(25) గురువారం అర్ధరాత్రి బైక్‌పై ధర్మాపురానికి వెళ్లే క్రమంలో కొత్తకాలనీ సమీపంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టుకు ఢీకొని తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యుడు చింత ఏకలవ్య.. శ్రీకాంత్ మృతి ఘటనపై అనుమానాస్పదంగా ఉందన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. కాగా, శ్రీకాంత్ అంత్యక్రియలు శుక్రవారం అశ్రునయనాల మధ్య నిర్వహించగా మిత్రులు, పలు పార్టీల నాయకులు పెద్ద ఎత్తున అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం తెలిపారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి



చిల్పూరు: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా ఇటీవల ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులు కృషిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగనాథ్, జిల్లా అధ్యక్షుడు క్రాంతి కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్, చిల్పూరు మండల అధ్యక్షుడు ఇసురం రాజులు జిల్లా అధ్యక్షుడిని సన్మానించారు. జిల్లా కార్యదర్శి మనోజ్, గొల్లపల్లి వాసు గౌడ్, కరుణాకర తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి



హైమాస్ట్ లైట్ల ప్రారంభంలో నాయకులు

నర్మెట: కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే సోనియాగాంధీ ధ్యేయమని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. నియోజక వర్గ అభివృద్ధిలో భాగంగా ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి నిధులతో మంజూరైన హైమాస్ట్‌లైట్లను డీసీసీ అధక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచనలతో మండలంలోని పలుగ్రామాల్లో ఏర్పాటు చేయనున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలకేంద్రంతో పాటు హన్మంతాపూర్, బొమ్మకూర్, కన్నెబోయిన గూడెం, వెల్దండ, అమ్మాపూర్, ఆగోపేటలలో తొలివిడుతలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శివాలయం వీధిలో శుక్రవారం లైట్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీప్రజా ప్రతినిధులు, నాయకులు కళ్యాణం మురళి, వలబోజు శ్రీనివాస్ , జంగిటి అంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, దేవులపల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యావనరుల కేంద్రానికి తాళం

- సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగులు



తాళం వేసి ఉన్న మండల విద్యావనరుల కేంద్రం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కోసం గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొంటుండగా డివిజన్ కేంద్రంలోని మండల విద్యానవరుల కేంద్రానికి తాళం వేసి ఉంది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు గోరంటల యాదగిరి, వెంకటేశ్వర్లు మాట్లాడారు. పద్దెనిమిదేళ్లుగా అరకొర వేతనాలతో పనిచేస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్నామన్నారు. రెగ్యులరైజ్ చేస్తారనే ఆశతో జీవిస్తున్నామని, నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

- పూర్వవిద్యార్థి రాజిరెడ్డి



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న రాజిరెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యాభిమాని, కూనూర్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల కమిటీ బాధ్యుడు రాజిరెడ్డి అన్నారు. మండలంలోని శివునిపల్లి జెడ్పీఎస్ఎస్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులకు రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్టడీమెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కుసుమ రమేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, విద్యార్థులు ప్రణాళికతో చదవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, యాదగిరి, వసంతకుమారి, రాధాకృష్ణ, ఫకీర్‌దాస్, రమేశ్, లక్ష్మీప్రసాద్, సర్వర్‌పాషా, శ్రీదేవి, సురేఖ, శర్మ, రజని, ఉమారాణి పాల్గొన్నారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జఫర్‌గఢ్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్ అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామ వాసి, వరంగల్ రోటరీ క్లబ్ జాయింట్ సెక్రటరీ ముస్కు భాస్కర్‌రెడ్డి ఆల్ ఇన్ వన్ పుస్తకాలతో పాటు ఇంగ్లిష్ స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హెచ్ఎం జయప్రకాశ్, ముస్కు తిరుమల్‌రెడ్డి, రమేశ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు కురవెళ్ల రాజగోపాల్, వేణుగోపాల్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.